
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
ఖమ్మం
గురువారం 7 నవంబర్ 2024



## మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి.



వివరాలు 3లో..

# లక్ష్యాల సాధన దిశగా విద్యార్థులు కృషి చేయాలి



**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**3 ఫేజ్, విద్యుత్ ఏర్పాట్ల పనుల కోసం హెడ్ మాస్టర్ కు 50 వేల రూపాయల చెక్కు అందజేత**

**ఖమ్మం రూరల్ మండలం జలగంనగర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా**

8

వితంలో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా విద్యార్థులు ఇప్పటి నుంచే కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం జలగం నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఆరవ తరగతి క్లాస్ రూం లోకి వెళ్లి ఉపాధ్యాయురాలు గణితం బోధిస్తున్న తీరును పరిశీలించి బోర్డుపై గణిత పాఠాన్ని పిల్లలకు సులువుగా అర్థమయ్యే విధంగా కలెక్టర్ బోధించారు.



## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు
# ప్రజలు సహకరించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**అర్హులైన ప్రతి వరద బాధిత కుటుంబానికి పరిహారం అందేలా చర్యలు**

**ఖమ్మం రూరల్ మండలం పెద్దతండలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పరిశీలన, పెద్దతండలో గత వరద వల్ల నష్టపోయిన బాధితులతో మాట్లాడిన జిల్లా కలెక్టర్**

ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నందు ప్రజలు పాల్గొని వివరాలు అందించి సహకరించాలని, దీని వల్ల పథకాలు రద్దు అవుతాయని ఎటువంటి అపోహలు వద్దని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్పష్టం చేశారు.బుధవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి, పెద్దతండలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పరిశీలన, పెద్దతండలో వరద వల్ల నష్ట పోయిన బాధితులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

3

## కొణిజర్ల పోలీస్ స్టేషన్ ను సందర్శించిన
# అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్

కొణిజర్ల పోలీస్ స్టేషన్ ను అడిషనల్ డీసీపీ లా%ద%ఆర్డర్ ప్రసాద్ రావు సందర్శించారు. బుధవారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న అడిషనల్ డీసీపీ గారు స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు, జనరల్ డైరీ రికార్డులను పరిసరాలను పరిశీలించారు.

4




# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన డాక్టర్ మట్టా..

2



# ఖమ్మం కార్పొరేషన్ 9వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు భారతీయ జనతా పార్టీలోకి చేరికలు



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : మ్మం కార్పొరేషన్ 9వ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బిజెపి అర్బన్ టౌన్ అధ్యక్షులు కుమిలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో షేక్ హుస్సేన్, షేక్ జమీల్ అహ్మద్, చందాల నరేందర్ లను, బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు నీ బీజేపీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా నరేంద్ర మోడీ ఈ దేశానికి చేస్తున్న సేవలు, పేద ప్రజలకోసం ప్రవేశపెడుతున్న పథకాలు, అలాగే భారత దేశాన్ని ప్రపంచంలో సుపర్ పవర్ దేశంగా తీర్చి దిద్దే టటువంటి సాహసోపేత నిర్ణయాలకు ఆకర్షితులై పార్టీ లో చేరామని చెప్పారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద రావు మాట్లాడుతూ గత రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు ఇటు రాష్ట్రాన్ని అటు దేశాన్ని అభివృద్ధి పథంలో నడపకుండా రాష్ట్ర దేశ ఆదాయాన్ని దోచుకున్నారని కాబట్టే దేశం 100 సంవత్సరాల అభివృద్ధి వెనుకబడిందని, ప్రియతమ నరేంద్ర మోడీ ప్రధాని అయిన తర్వాత ఈ దేశంలోని పేద ప్రజల కొరకు అనేక సంక్షేమ పథకాల ప్రవేశపెడుతున్నారని, ఎ ప్పుడు బ్యాంకు మెట్లు ఎక్కని ప్రజలు కూడా ఈరోజు బ్యాంకులో ఖాతా ఓపెన్ చేసి లావాదేవీలు నిర్వహిస్తున్నారు అని అది మోడీ ఆలోచనకు ముందు చూపుకు చాలా గర్వంగా ఉన్నదని, అలాగే ఆడపిల్లల అభివృద్ధి కొరకు సుకన్య సమృద్ధి యోజన, వంటి అనేక కార్యక్రమాలు చేపట్టారని ఈరోజు ప్రపంచం లోనే భారతదేశం సూపర్ పవర్ కంట్రీగా ముందుకు దూసుకెళుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బుధవారం బిఆర్ఎస్ నుండి బీజేపీలో చేరిన నాయకులు నరేంద్ర మోడీ ఆశయాలకు అదే విధంగా పార్టీ సిద్ధాంతాలు కట్టుబడి పని చేయాలని పేద ప్రజల పక్షాన నిలబడాలని 9వ డివిజన్లో పార్టీ ని మరింత ముందుకు తీసుకెళ్లాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, 7వ డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, ఓబీసీ మోర్చ ఉపాధ్యక్షులు అంజయ్య, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి నీలిమ, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యాల సాధన దిశగా విద్యార్థులు కృషి చేయాలి





## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## 3 ఫేజ్, విద్యుత్ ఏర్పాట్ల పనుల కోసం హెడ్ మాస్టర్ కు 50 వేల రూపాయల చెక్కు అందజేత

## ఖమ్మం రూరల్ మండలం జలగంనగర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా విద్యార్థులు ఇప్పటి నుంచే కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం జలగం నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఆరవ తరగతి క్లాస్ రూం లోకి వెళ్లి ఉపాధ్యాయురాలు గణితం బోధిస్తున్న తీరును పరిశీలించి బోర్డుపై గణిత పాఠాన్ని పిల్లలకు సులువుగా అర్థమయ్యే విధంగా కలెక్టర్ బోధించారు.అనంతరం విద్యార్థులతో ముచ్చటిస్తూ పాఠశాలలో బోధన



విధానం, సమస్యలు ఏమైనా ఉన్నాయా, పాఠశాలలో ఇంకా కావాల్సిన వసతులు, పిల్లలు పెద్ద అయ్యాక ఏం అవ్వాలి అనుకుంటున్నారు, జీవిత ఆశయం మొదలగు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాల విద్యార్థులు తాము నిర్దేశించుకున్న గమ్యాలను ప్రతి రోజూ ఉదయం లేవగానే ఒకసారి డైరీలో రాసుకొవాలని అన్నారు. గమ్యాల సాధన దిశగా మన ప్రయాణం ఇప్పటినుంచే ప్రారంభించాలని, లక్ష్యాలను చేరుకునేందుకు మనల్ని మనం సన్నద్ధం చేసుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.

ప్రతి విద్యార్థి అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ చదువు, ఆటలలో ముందు ఉండాలని అన్నారు. ప్రతిరోజు కొంత నిర్దిష్ట సమయాన్ని ఇంటి వద్ద చదువు కోసం, ఆటలు ఆడేందుకు కేటాయించి దాని ప్రకారం నడుచుకోవాలని అన్నారు. విద్యార్థులు వారి ఆరోగ్యం, ఎదుగుదల పట్ల కూడా శ్రద్ధ వహించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని, జంక్ ఫుడ్ తినే అలవాట్లు తగ్గించాలని కలెక్టర్ సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా ఎనిమిది లక్షల రూపాయలతో చేపట్టిన టాయిలెట్ మరమ్మత్తు, డైనింగ్ హాల్, కిచెన్ షెడ్ మొదలగు పనులను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలో తరగతి గదులలో ఫ్యాన్లు, లైట్లు ఏర్పాటు చేసి అవసరమైన ఎలక్ట్రికల్ పనులు, 2 ఫేజ్ ను 3 ఫేజ్ విద్యుత్ సరఫరా కన్వర్షన్ పనులు వెంటనే చేపట్టేందుకు కలెక్టర్ 50 వేల రూపాయలు చెక్కును ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి చెల్లించిం చాల్సిన బకాయిల వివరాలు సమర్పించాలన్నారు. పాఠశాలలో అవసరమైన ఫర్నిచర్, ఇతర వసతుల ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యాంసన్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన డాక్టర్ మట్టా..





సత్తుపల్లి నవంబర్ 6 ప్రజా జ్యోతి.: మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరతో,ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది, సన్న ధాన్యానికి మద్దతు ధరగా రూ 500 రూపాయలు బోనస్ గా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రివర్యులు అందిస్తున్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని సూచించారు. పేదలు,రైతులు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంలోని సాధ్యపడుతుందని అన్నారు. దళారులను నమ్మి అమ్మిన ధాన్యానికి,డబ్బులు రాక ఇబ్బందులు పడవద్దని,ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యానికి వారం రోజుల్లో నేరుగా రైతు అకౌంట్ కే జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం సుబ్బారావు,ఏవో శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, గాదే చెన్నారావు,కమల్ పాషా,నరుకుళ్ళ అప్పారావు, పానేం ఈశ్వర్, వినుకొండ కృష్ణ, శీలం వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, రైతులు మహిళలు పాల్గొన్నారు.

# టీ కేఫ్ ఫర్ ప్రారంభించిన క్యాంపు ఇన్చార్జి దయాకర్ రెడ్డి



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : మ్మం రూరల్ మండలం కోదాడ క్రాస్ రోడ్ లో రాయపాటి నాగ రాజు, బంధం రాం బాబు ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన నైని టీ కేఫ్ ని ప్రారంభించిన రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు ఆఫీస్ ఇంచార్జి తంబూరు దయాకర్ రెడ్డి ఆయనతో జిల్లా నాయకులు అజ్మీర అశోక్ నాయక్, మార్కెట్ డైరెక్టర్ కర్లపూడి భద్రకాళి, ఎటుకూరి సుధాకర్, కందుకూరి వెంకట నారాయణ, వెంకట నారాయణ, మెండే వెంకటేష్ యాదవ్,గురు నారాయణ, అంజయ్య, భూక్యా సురేష్ నాయక్, బానోత్ సాయి, గుగులోత్ శ్యామ్ లు పాల్గొన్నారు.

## న్యాయవాది కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు.



కారేపల్లి, నవంబర్ 06, ప్రజా జ్యోతి: సింగరేణి మండల పరిధిలోని చీమలపాడు గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది భాగం మాధవరావు తల్లి భాగం భ్రమరాంబ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల నాయకులు బుధవారం వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో వైరా మాజీ ఆత్మ కమిటీ ఛైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ ఉన్నం వీరేందర్, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సొసైటీ వైస్ చైర్మన్ ధారావత్ మంగీలాల్, మాజీ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, సీనియర్ నాయకులు దాచేపల్లి కృష్ణారెడ్డి, ఏబిబిఎస్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు భూక్య రాంకిషోర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణ ఇంటింటి సర్వే





ప్రజా జ్యోతి మధిర 17వ వార్డు : కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు మరియు వార్డ్ ఆఫీసర్ లక్ష్మీ ప్రసన్న వార్డు బాధ్యులు ఎస్కే రహీం బాహటం శ్రీనివాస్ రాజ్ దాసర మధు మైలవరం చక్రి అంగన్వాడీ టీచర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ప్రతి ఇంటి యజమాని ఈ సర్వే ని ఇంటికి వచ్చిన ఆఫీసర్లకి వారికి ఏ విధమైన నష్టం వాటిల్లకుండా సర్వే నిర్వహించడం జరుగుతున్నది తెలంగాణ ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు ఈ సర్వే ద్వారా అందరికీ అందుబాటులో ఉంటాయి కనుక ఎవరు ఏ భయపడవలసిన అవసరం లేదు సర్వే జాగ్రత్తగా ఉండి ఆఫీసుల ద్వారా సర్వే చేయించుకోవాల్సిందిగా కోరుచున్నాము డివిజన్ అధ్యక్షుడు అన్నారు.

## మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి.




ప్రజా జ్యోతి మధిర : జడ్పీహెచ్ఎస్ మడుపల్లి లో జరిగిన మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి" అనే అవగాహన కార్యక్రమంలో హెచ్ఎం తోట నరసింహారావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా డాక్టర్ పృధ్వీరాజ్ నాయక్ అతిథులుగా సిహెచ్ఓ వి వెంకటేశ్వర్లు,డాక్టర్ సుధా ఏఎన్ఎమ్ లు డి. లీల ,సిహెచ్ .సునీల ,హెచ్ ఏ. ఎస్. నాగేశ్వరరావు,ఆరోగ్య మిత్ర లంక కొండయ్య ,ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బి.కళావతి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పొగాకు,గంజాయి ఇతర డ్రగ్స్ సేవించి వాటికి బానిసలుగా మారి జీవితాలు నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు వివరించారు.లంకా కొండయ్య జానపద గేయాల రూపంలో మత్తు పదార్థాలు సేవించవద్దని చక్కగా వివరించి అవగాహన కల్పించారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి





జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

అర్హులైన ప్రతి వరద బాధిత కుటుంబానికి పరిహారం అందేలా చర్యలు

ఖమ్మం రూరల్ మండలం పెద్దతండలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పరిశీలన, పెద్దతండలో గత వరద వల్ల నష్టపోయిన బాధితులతో మాట్లాడిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నందు ప్రజలు పాల్గొని వివరాలు అందించి సహకరించాలని, దీని వల్ల పథకాలు రద్దు అవుతాయని ఎటువంటి అపోహలు వద్దని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్పష్టం చేశారు.బుధవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి, పెద్దతండలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పరిశీలన, పెద్దతండలో వరద వల్ల నష్ట పోయిన బాధితులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పెద్ద తండలో జరుగుతున్న ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించారు. నవంబర్ 6 నుంచి 8 వరకు హౌస్ లిస్టింగ్ పూర్తి చేసి ప్రతి ఇంటికి స్టిక్కర్ అంటించాలని అన్నారు. ప్రతి ఒక్క కుటుంబ వివరాలు సేకరించాలని ఆయన తెలిపారు. సర్వే కు సంబంధించి పక్కాగా షెడ్యూల్ రూపకల్పన చేయాలని, ఏ రోజు ఎక్కడ సర్వే చేపట్టేది ముందుగా సమాచారం ఇవ్వాలని, కావాల్సిన వివరాలు సిద్ధం చేసుకునేలా చూడాలని కలెక్టర్ అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వల్ల ప్రజలకు ఎటువంటి పథకాలు రద్దు చేయడం జరగదని, ప్రజల కోసం మరిన్ని సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికల రూపకల్పన కోసం మాత్రమే ఈ సర్వే చేపడు తున్నామని, ఎటువంటి అపోహలు లేకుండా ప్రజలు పూర్తి వివరాలు అధికారులకు అందించి సహకరించాలని కోరారు. అనంతరం వరద నష్టపోయిన బాధితులు జిల్లా కలెక్టర్ ను కలిసి తమకు నష్టపరిహారం అందలేదని, పూర్తిగా నష్టపోయామని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో దాదాపు 25 వేల కుటుంబాలకు వరదల వల్ల నష్టపోయిన కారణంగా పరిహారం అందించామని, పెద్దతండాలో సైతం 838 కుటుంబాలకు పరిహారం అందిందని తెలిపారు. పరిహారం అందని కుటుంబాలు దరఖాస్తు సమర్పిస్తే, తిరిగి అధికారులచే విచారించి అర్హులకు తప్పనిసరిగా పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఏ ఒక్కరు పరిహారం విషయంలో ఆందోళన చెందవద్దని, అర్హులైన ప్రతిఒక్కరికి అందజేస్తామని కలెక్టర్ అన్నారు. జ్యోతి అనే మహిళ తన పశువులు, మేకలు వరదల వల్ల కొట్టుకొనిపోయాయని, వాటికి పరిహారం అందలేదని తెలియజేయగా, విచారించి పరిహారం అందేలా చూస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, ఖమ్మం రూరల్ ఎంపిడిఓ కుమార్, ఎన్యుమరేటర్ సాలెహా, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం

## బి సత్యనారయణ C.I. షి టీమ్స్




ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : షి టీమ్స్ గూర్చి అవగాహన కార్యక్రమము సోషల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కాలేజ్, కోదాడ క్రాస్ రోడ్ విద్యార్థినులకు అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమములో బి సత్యనారయణ C.I. షి టీమ్స్ మాట్లాడుతూ, మహిళలు, యువతులు,బాలికలు ఆకతాయిల వలన గానీ,మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటే షి టీమ్స్ కి సమాచారమివ్వాలని తెలిపారు.జిల్లాలో మహిళల రక్షణ కోసం షీటీమ్స్,యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు,మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటా మన్నారు.కళాశాల, పాఠశాలల విద్యార్థినులు ర్యాగింగ్,ఈవ్ టీజింగ్ లకు గురైనా,మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా,బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని తెలిపారు. షీటీమ్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ ద్వారా మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్,వాట్సాప్,ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని,వాటిలో ఫొటోలు,వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.నేరుగా సంప్రదించలేని వారు 8712659222ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, షి టీం సభ్యులు చక్రధర్ రాజు, కిరణ్, 250 విద్యార్థినిలు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కు ప్రజలందరూ సహకరించి

## అదనపు కలెక్టర్ ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ డా .పి శ్రీజ




ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటి కుటుంబ సర్వే కు ఖమ్మం నగరపాలక సంస్థ ప్రజలు వివరాల అందించి సహకరించాలని దీనివల్ల పథకాలు రద్దు అవుతాయని ఎటువంటి అపోహ పడవద్దని ఎవరి వివరాలు వారు ఎటువంటి అపోహలు లేకుండా నిర్భయంగా వచ్చినటువంటి సిబ్బందికి అందించి సహకరించాలని ఏమైనా ఫిర్యాదులు ఉంటే 1077 నెంబర్ కి కాల్ చేయొచ్చని కంప్లైంట్ చేయొచ్చని అంతే మున్సిపల్ గ్రీవెన్స్ నెంబర్ 7901298265 కి కూడా కాల్ చేసి ఏమైనా మీకు ఉన్న ఎటువంటి సందేహాలు ఉన్న ఆ నెంబర్ కి కాల్ చేసి నిలుపుతూ చేసుకోవచ్చని గాని ఫిర్యాదులు ఉన్న తెలపవచ్చని అన్నారు ఈ సర్వేలో ఎవరైనా ఇంటి దగ్గర లేకుండా ఉన్న రోజు సర్వే సిబ్బంది వచ్చినచో ఇంటికి మరల వేరొక రోజు వచ్చి సర్వే చేస్తారని అందువల్ల ఎవరు కూడా మేము లేనప్పుడు సర్వే కి వచ్చారు అని భయాందోళనలకు గురి కావద్దని మళ్లీ వచ్చినప్పుడు మీకు సంబంధించిన వివరాలను వారికి అందించవచ్చని ఈ సర్వే కోసం రెవెన్యూ డివిజన్ సంబంధించిన బిల్ కలెక్టర్ ఆ డివిజన్లోని ఉన్నందున సంప్రదించవచ్చని అంతే కాకుండా శానిటేషన్ జవాన్లు కూడా ఈ సర్వేలో పాల్గొంటున్నందున వారినైనా సంప్రదించి మీ వివరాలు నమోదు చేసుకోవచ్చని చెప్పడం జరిగినది ఈ సర్వే వల్ల ఎవరి పథకాలేనా ఆగిపోతాయి అపోహ చెందొద్దని డాక్టర్ పి శ్రీజ గారు ఈరోజు నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో చెప్పడం జరిగినది .ఈ సర్వే కోసం ఎస్ హెచ్ జి సిబ్బంది . ఆర్పీలు ,అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, టీచర్లను, నియమించడం జరిగినది వీధితోపాటు శానిటేషన్ సిబ్బంది కూడా ఉంటారు వచ్చేవారు ఐడి కార్డ్ వేసుకొని వస్తున్నందున ఎవరు భయభ్రాంతులకు గురి కావద్దని తెలియజేశారు.

# కారేపల్లి లో సీతామార్ట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే.







కారేపల్లి , నవంబర్ 06, ప్రజా జ్యోతి : సింగరేణి మండల కేంద్రంలో ప్రముఖ వైద్యులు సామినేని రాఘవులు ఏర్పాటుచేసిన సీతామార్ట్ సూపర్ మార్కెట్ ను వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాసు నాయక్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రామదాసు నాయక్ మాట్లాడుతూ తన వైద్య సేవలతో సింగరేణి గ్రామాన్ని, మండలాన్ని జిల్లా నుంచి, రాష్ట్ర స్థాయికి పరిచయం చేసిన వ్యక్తి సామినేని రాఘవులు అని కొనియాడారు. వయసు పెరుగుతున్న సమాజానికి సేవ చేయాలనే తపన తరగని మనిషి అని, ఆ తపన తోటే కారేపల్లి గ్రామ ప్రజలకు నాణ్యమైన సరుకులు అందించి, కొంతమందికి ఉపాధి కల్పించాలని లక్ష్యంతో సీతామార్ట్ సూపర్ మార్కెట్ను ప్రారంభించారన్నారు. వైద్య వృత్తితో ప్రజల ఆదరణ, మన్ననలు పొందిన సామినేని రాఘవులు నాణ్యమైన,సరసమైన సరుకులను అందజేసి ఆ పేరును మరింత ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం మార్ట్ లో తిరిగి సరుకులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మరుగుదొడ్లును ప్రజలకు అందుబాటులోకి తేవాలి.



మండల అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్.

కారేపల్లి, నవంబర్ 06, ప్రజా జ్యోతి:సింగరేణి మండల కేంద్రం బస్టాండ్ సెంటర్లో రాజీవ్ గాంధీ విగ్రహ పరిసర ప్రాంతంలో మండల పరిధిలోని డెవలప్మెంట్ కర్మాగారం వారిచే నిర్మింపబడిన ప్రజా మరుగుదొడ్లు నిరుపయోగంగా ఉండటంతో బుధవారం వైరా ఎమ్మెల్యే ఒక ప్రైవేటు కార్యక్రమానికి హాజరైనారు. ఈ సందర్భంగా స్థానికులు మరుగుదొడ్లు నిరుపయోగంగా ఉన్న సంగతిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి మండల అధికారులతో ఫోన్ లోమాట్లాడి ఈ మరుగుదొడ్లకు కావలసిన కరెంటు, నీటి సౌకర్యం, చుట్టు ప్రహరీ గోడ వెంటనే ఒక వారం రోజుల్లో ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించారు.

# వేగంగా జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల పక్రియ

## స్థంభాద్రి జర్నలిస్ట్ హౌజింగ్ సొసైటి,



మూడు జర్నలిస్టు సంఘాల

ఉమ్మడి సమావేశం తీర్మాణంపత్రికా ప్రకటన

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : ఖమ్మం నియోజకవర్గంలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు దక్కే పక్రియను మరింత వేగవంతం చేయాలని బుధవారం ఖమ్మం నగరంలో జెడ్పి అతిధిగ్రహంలోజరిగిన స్థంభాద్రి జర్నలిస్ట్ హౌజింగ్ సోసైటీ ,రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన మూడు జర్నలిస్టు యూనియన్ల సంయుక్త సమావేశం నిర్ణయించింది .జర్నలిస్ట్ సోసైటీ చైర్మన్ కనకం సైదులు అధ్యక్షన జరిగిన ఈ సమావేశంలో టియుడబ్ల్యుజె (ఐజెయు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, టియుడబ్ల్యుజె (టిజెఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, టిడబ్ల్యుజెఎఫ్ అధ్యక్షులు పల్లా కోండల్ రావు తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సోసైటీ ద్వారా వీలైనంత తొందరగా అర్హులైన జర్నలిస్టులకు సభ్యత్వం ఇవ్వడం గురించి,ప్రభుత్వం కేటాయించిన స్థలాన్నికి నగదు జమ అంశంపై చర్చించారు.వీలైనంత త్వరగా అర్హులైన వారికి సభ్యత్వాలను చెల్లించాలని ఈ సమావేశం ఏకగ్రీవంగా తీర్మాణించింది సొసైటి పాలకవర్గం,మూడు జర్నలిస్టు సంఘాలు ఉమ్మడి గా ,ఐక్యంగా కలిసి పనిచేసి జర్నలిస్టుల అకాంక్షను వీలైనంత తొందరగా నేరవేర్చేందుకు క్రీయాశీలంగా పనిచేయాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.ఈ సందర్భంగా పలువురు డైరెక్టర్లు మాట్లాడ్తూ జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలు అందడమే లక్ష్యంగా మూడు యూనియన్లు సోసైటీకి వెన్నుదన్నుగా నిలబడటం అభినందనీయమని పేర్కోన్నారు ,మూడు ప్రధాన జర్నలిస్టు సంఘాలు సొసైటి వెనక నిలబడటం సొసైటికి కొండంత బలాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సోసైటి డైరెక్టర్లతో పాటు టియుడబ్ల్యుజె (ఐజెయు) ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేన్ రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావ్,టియుడబ్ల్యుజె టిజెఎఫ్జిల్లా కార్యదర్శి చిర్రా రవి, సొసైటి సభ్యులు పాల్గొన్నారు .

# ఇందిరా మహిళా డెయిరీలో మౌళిక సదుపాయాల కల్పనకు చర్యలు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**పాల ఉత్పత్తిని పెంచేలా, డిసెంబర్ నాటికి 250 పాడి పశువుల యూనిట్ల గ్రౌండింగ్ కు చర్యలు**

**మధిర నియోజకవర్గ అన్ని మండల కేంద్రాల్లో బి.ఎం.సి. యూనిట్ ఏర్పాటు**

**మహిళా సంఘాల గ్రేడింగ్ పెంచేందుకు చర్యలు**

**మహిళా శక్తి యూనిట్లు లాభసాటిగా నడిచేలా అవసరమైన సహకారం అందజేయాలి**

**ఇందిరా డెయిరీ నిర్వహణ, పాల సేకరణ కేంద్రాలు, క్రొత్త యూనిట్లు ఏర్పాటు, మహిళా సంఘాల గ్రేడింగ్ తదితర అంశాలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**






ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : మధిర అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో చేపడుతున్న ఇందిరా మహిళా డెయిరీలో మౌళిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ఇందిరా మహిళా డెయిరీ నిర్వహణ, పాల సేకరణ కేంద్రాల ఏర్పాటు, క్రొత్త యూనిట్ ల ఏర్పాటు, మహిళా సంఘాల గ్రేడింగ్ తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ఇందిరా మహిళా డెయిరీలో కల్పించాల్సిన మౌళిక సదుపాయాలపై దృష్టి సారించాలని అన్నారు. మండలంలో ఏ గ్రామాలలో పాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలో ముందుగా నిర్ధారించాలని, పాల ఉత్పత్తి అధికంగా ఉంటూ, అందుబాటులో ప్రభుత్వ భూమి ఉన్న గ్రామాలలో ముందుగా పాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పాల సేకరణ కేంద్రాలకు అవసరమైన కియాస్కులు ఏపిఎం ల వద్ద అందుబాటులో ఉన్నాయని, ఇక్కడ అవసరమైన మిల్క్ గ్రేడర్, సెగ్రిగేటర్, క్యాన్ లు, రిఫ్రాక్టోమీటర్ మొదలగు పరికరాలను ఏపిఎం సేకరించి పాల సేకరణ కేంద్రంలో ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. పాల సేకరణ కేంద్రాల నుంచి మండల కేంద్రంలోని బి.ఎం.సి. పాయింట్ వద్దకు పాలు తరలించే రూట్స్, వాహనాల క్రమబద్ధీకరణ చేయాలని కలెక్టర్ తెలిపారు. మధిర అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఏర్పాటు చేయు బి.ఎం.సి. పాయింట్ లకు గ్రామాల నుంచి ఇక్కడికి పాలు తరలించేలా రూట్ ర్యాషనలైజేషన్ చేయాలని అన్నారు. నియోజకవర్గ మండల కేంద్రాల్లో ఎర్రుపాలెం మాదిరి బి.ఎం.సి. యూనిట్ లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బల్క్ మిల్క్ చిల్లింగ్ కేంద్రాల ద్వారా 5000 లీటర్ల పాల చిల్లింగ్, స్టోరేజ్ యూనిట్ ఏర్పాటు అవుతుందని అన్నారు. ప్రతి బి.ఎం.సి. కేంద్రం యూనిట్ కంటేనర్ తో సహా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.నియోజకవర్గ మండలాల్లో బి.ఎం.సి. యూనిట్ ఏర్పాటుకు స్థలాల గుర్తింపు పూర్తయిందని, ముందుగా ప్రహరీ గోడ, గేట్ నిర్మించేందుకు అవసరమైన నిధులు మంజూరు చేస్తామని, ఈ పనులు వెంటనే ప్రారంభం అయ్యేలా చూడాలని అన్నారు. కాంపౌండ్ వాల్ అనంతరం కంటేనర్ మాడల్ లో బి.ఎం.సి. కేంద్రాల ఏర్పాటుకు టేండర్ ఆహ్వానించాలని కలెక్టర్ తెలిపారు. బి.ఎం.సి. కేంద్రాల నిర్వహణకు అవసరమైన విద్యుత్ సరఫరా కోసం విద్యుత్ స్తంభాలు ట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు అందిస్తే నిధులు మంజూరు చేస్తామని, 4 మండలాలలో ఎర్రుపాలెం మాదిరిగానే విద్యుత్ సరఫరా పనులు చేపట్టాలని కలెక్టర్ ఎస్ఈ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. రాబోయే సమావేశం నాటికి బి.ఎం.సి. యూనిట్ ఏర్పాటుకు గుర్తించిన భూములలో కాంపౌండ్ వాల్, గేట్ నిర్మాణం, బి.ఎం.సి. యూనిట్ టెండర్ ప్రక్రియ, విద్యుత్ సరఫరా పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పాల ఉత్పత్తి పెంచేందుకు డిసెంబర్ నెలలోపు 500 గేదెలు కొనుగోలు చేసి 250 యూనిట్లు గ్రౌండ్ చేయడం జరుగుతుందని అన్నారు. పాల ఉత్పత్తి చేసే పాడి కుటుంబాలను గుర్తించి మండలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ జనాభా వారీగా పాడి పశువుల యూనిట్ గ్రౌండ్ చేయాలని, మండలానికి 50 యూనిట్లు డిసెంబర్ నాటికి గ్రౌండింగ్ కావాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రస్తుతం తక్కువ పశువులు ఉన్న కుటుంబాలను గుర్తించి వారికి రెండు గేదెల చొప్పున పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.నవంబర్ 15 నాటికి పాడి పశువులు పంపిణీ చేసేందుకు అర్హులను గుర్తించి వారి జాబితా అందజేయాలని కలెక్టర్ తెలిపారు. పాడి పశువుల యూనిట్ల సంబంధిత లబ్ధిదారుల కులాల కార్పొరేషన్ (ఎస్సి,బీసి, ఎస్టీ) కార్పొరేషన్ ద్వారా గ్రౌండ్ చేయడం జరుగుతుందని అన్నారు. పాడి పశువుల యూనిట్ గ్రౌండింగ్ చేశాక పాలు ఎక్కడైనా అమ్ముకునే అవకాశం ఉందని, మన దగ్గర పాలు పోసే పాడి రైతులకు అందుబాటులో ఉన్న రివాల్వింగ్ ఫండ్ నుంచి 48 గంటల వ్యవధి లోగా చెల్లింపు చేస్తున్నామని అన్నారు. జిల్లాలో కనీసం 90 శాతం స్వశక్తి మహిళా సంఘాలకు ఏం బి గ్రేడింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ముదిగొండ మండలంలో విఓఏ ల ఏం బి గ్రేడింగ్ పెరిగిందని, ఇదే పనితీరు కొనసాగించాలని కలెక్టర్ తెలిపారు. తల్లాడ మండలంలో విఓఏ ల ఏం బి గ్రేడింగ్ తగ్గడానికి గల కారణాలను కలెక్టర్ ఆరా తీశారు. తల్లాడ మండల పరిధిలో విఓఏ సమావేశాలు రెగ్యులర్గా ఎందుకు జరగడం లేదు కారణాలు తెలుసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.మహిళా శక్తి కార్యక్రమ అమలు కోసం నిరంతరం స్వశక్తి మహిళా సంఘాల సమావేశాలు తప్పనిసరిగా జరిగేలా పర్యవేక్షించాలని అన్నారు. రాబోయే రెండు నెలల తర్వాత నిర్వహించే సమావేశంలో సైతం పని తీరు మెరుగు కానీ పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని , పనిచేయడం ఇష్టం లేని పక్షంలో ఖమ్మం జిల్లా వదిలి ఇతర జిల్లాలకు బదిలీ చేసుకుని వెళ్లిపోవాలని కలెక్టర్ సూచించారు. కూసుమంచి మండలంలో 300 పైగా గ్రూపులకు గ్రేడింగ్ జరగక పోవడానికి గల కారణాలను కలెక్టర్ ఆరా తీశారు. మహిళా సంఘాల గ్రూపులకు గ్రేడింగ్ వచ్చే విధంగా తీసుకోవాల్సిన చర్యలు గురించి ప్రణాళిక తయారు చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. ముదిగొండ, వైరా, రఘునాధపాలెం, మొదలగు మండలాలలో గ్రేడింగ్ పెరిగిందని సంబంధిత అధికారులను కలెక్టర్ అభినందిస్తూ, ఇదే స్ఫూర్తి కొనసాగిస్తూ భవిష్యత్తులో మరింత పెరిగేలా పని చేయాలని సూచించారు. మహిళా సంఘాల సమావేశాలు రెగ్యులర్ గా నిర్వహిస్తూ వారి జీవనోపాధి అవకాశాలు పెంచేందుకు కృషి చేయాలని అన్నారు.మహిళా శక్తి కింద గ్రౌండ్ చేసిన యూనిట్లు లాభసాటిగా నడిచేలా ఎప్పటికప్పుడు అవసరమైన సలహాలు అందించాలని అన్నారు. మహిళా శక్తి యూనిట్లలో బాగా నడవని వివరాలను సీసీ ల ద్వారా సేకరించి వాటిని పరిశీలిస్తూ ఎందుకు నడవడం లేదు పరిశీలించి వాటి పని తీరు మెరుగయ్యేలా చూడాలని అన్నారు. మధిర, చింతకాని మండలాలు మహిళా శక్తి యూనిట్ గ్రౌండింగ్ బాగా చేశాయని కలెక్టర్ అభినందించారు. మహిళా శక్తి యూనిట్ ల గ్రౌండింగ్ కాకపోవడానికి గల కారణాలు, ఎటువంటి యూనిట్ల గ్రౌండింగ్ కాలేదు కలెక్టర్ ఆరా తీశారు. సీసీలను ఎప్పటి కప్పుడు ఫాలో అప్ చేస్తూ , బ్యాంకర్లతో సంబంధం చేసుకుంటూ త్వరగా గ్రౌండ్ అయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. రాబోయే సమావేశం నాటికి కనీసం 70 శాతం వరకు యూనిట్ల గ్రౌండింగ్ పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఐకేపి ద్వారా సన్న రకం ధాన్యం కొనుగోళ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. స్థానిక రైతుల నుంచి మాత్రమే ధాన్యం కొనుగోలు చేయాలని, రైతు ఎన్ని ఎకరాలలో పంట పండించాడొ అంత పంట మాత్రమే కొనుగోలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, డిఆర్డీఏ డిపిఎంలు, ఏపీఎం లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొణిజర్ల పోలీస్ స్టేషన్ ను సందర్శించిన అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : కొణిజర్ల పోలీస్ స్టేషన్ ను అడిషనల్ డీసీపీ లా%డ%ఆర్డర్ ప్రసాద్ రావు సందర్శించారు. బుధవారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న అడిషనల్ డీసీపీ గారు స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు, జనరల్ డైరీ రికార్డులను పరిసరాలను పరిశీలించారు. శాంతి భద్రతలు, నేరాల నియంత్రణకు పోలీసులు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకొని తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....ప్రజలకు అందుబాటులో ఉంటూ.. ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని అన్నారు. ఈ సందర్భంగా సీసీటీవీ కెమెరాల పనితీరు, పిటిషన్ విచారణలకు సంబంధించి సిబ్బందితో మాట్లాడారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, డయల్ 100 కాల్ల ప్రతిస్పందన సమయం, డీసీ షీట్, సస్పెక్ట్ షీట్లు, ఆస్తి నేరాలలో అనుమానిత వ్యక్తుల వేలిముద్రలు మరియు డేటా, నంబ అమలు, సీసీసీ పిటిషన్లు పెండింగ్ అంశాలను పరిశీలించారు.




5%ం% అమలులో భాగంగా పోలీస్ స్టేషన్లలో స్టేషనరీ విభాగం పరిశుభ్రంగా వుంచాలని అదేవిధంగా అవసరమైన రికార్డులు, వస్తువుల క్రమపద్ధతిలో పెట్టడం, పరిసరాలలో సురక్షితమైన ,ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసుకొవాలన్నారు. స్టేషన్ స్టేషన్ హౌస్ మేనేజ్మెంట్, పోలీస్ స్టేషన్ నిర్వహణ, సెక్టార్ ఆఫీసర్ల భాధ్యతలు, రెగ్యులర్ రోల్ కాల్ విధిగా అమలు చేయాలని సూచించారు. పెట్రో కార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు? పాత నేరస్థుల నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి తెలుసు కున్నారు. కమ్యూనిటీ పోలిసింగ్ లో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు చేయడం ద్వారా కలిగే ఉపయోగాలను స్థానికులు వివరించి స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు పెట్టుకొనే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు.


## కారేపల్లిలో ఘనంగాఅయ్యప్ప స్వామికి అభిషేకాలు.



కారేపల్లి, నవంబర్ 06, ప్రజా జ్యోతి: సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లోని గంగమ్మ తల్లి ఆలయ సమీపంలో సింగరేణి సంస్థ నిర్మించిన కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన అయ్యప్ప పీఠం వద్ద బుధవారం అయ్యప్ప మాలదారులు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. మండల దీక్ష చేపట్టిన మాలదారులకు తొలి బుధవారం అవడంతో అయ్యప్ప స్వామి విగ్రహానికి పండ్ల రసాలు, కుంకుమ, విభూది, పసుపుతో కన్నుల పండుగగా అభిషేకాలు జరిపారు. పూజారి నాగసాయి శర్మ ఆధ్వర్యంలో అయ్యప్ప భజనలు కీర్తనలతో ప్రాంగణం సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో గురు స్వాములు పాలిక సారయ్య, కేతు మల్ల శ్రీనివాస్, సంగు సాయి, తాటికాయల శ్రీను, పాలిక శ్రీనివాస్ పాల్గొన్నారు.

## చలికాలంలో వృద్ధులకు ఆసరాగా దుప్పట్లు పంపిణీ..






### బస్వాపురంలో పంపిణీ చేసిన బాలకృష్ణ..

తల్లాడ, నవంబర్ 6 (ప్రజా జ్యోతి న్యూస్): తల్లాడ మండలంలోని బస్వాపురం గ్రామంలో బుధవారం బహుజన సేవా సమితి ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. వ్యవస్థాపక అధ్యక్షులు మోదుగు బాలకృష్ణ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను సంపాదించిన దాంట్లో కొంత పేదలకు దానం చేయాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. పేద కుటుంబం నుంచి వచ్చిన నాకు బాధలు తెలుసని, చలికాలం కావడంతో వృద్ధులకు వీటిని పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పగడాల లచ్చిరెడ్డి, కుర్నవల్లి కాంగ్రెస్ నాయకులు గంటల వెంకటాచారి, గ్రామ మాజీ సర్పంచ్ వెంకటమైబు, శీలం కృష్ణారెడ్డి, గ్రామ సెక్రెటరీ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## నువ్వు ఎప్పుడు జైలుకు పోతావో చూస్కో..

# మంత్రి పొంగులేటికి కేటీఆర్ వార్నింగ్




**హైదరాబాద్ :** వాడు అరెస్టు అయితడు.. వీడు అరెస్టు అయితడు అంటూ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అందరి జాతకాలు చెబుతున్నాడు.. అసలు నువ్వు ఎప్పుడు జైలుకు వెళ్తావో చూసుకో అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఇవాళ మీడియాతో మాట్లాడారు. వీడు జైలుకు పోతడు.. వాడు జైలుకు పోతడు అని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అందరి జాతకాలు చెబుతున్నాడు. నువ్వు ఎప్పుడు పోతావో చూస్కో.. నువ్వు హెూం మంత్రివా.. డీజీపీవా.. నువ్వు ఎవడు.. ఎవరు అరెస్టు అయితరు.. ఎప్పుడు అరెస్టు అయితరు అని చెప్పడానికి..? నువ్వు, నీ ముఖ్యమంత్రి కేక్ కోసుకుని తిన్నట్టు కోసుకొని తినండి. రాష్ట్రంలో విచ్చలవిడి అవినీతి చేయండి. నీ కుటుంబ కంపెనీకి వేల కోట్ల కాంట్రాక్టులు ఇచ్చి దండుకో. కానీ జైలుకు మాత్రం వేరేవాళ్లు వెళ్లాలి. ఇదేనా నీ నీతి.. నీ ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి..? అని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కేటీఆర్ నిలదీశారు. నీ కంపెనీకి కనీసం ఆఫీస్ ఆఫ్ బెన్ ఫిట్ అని కూడా పట్టించుకోకుండా ఏ విధంగా పనులు కట్టబెడతారు. రేవంత్ రెడ్డి, మేఘా కృష్ణారెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు. అమృత్ టెండర్లను కూడా పొంగులేటి కంపెనీకి ఇచ్చారు. రాఘవ కంపెనీని కూడా గతంలో రేవంత్ రెడ్డి తిట్టాడు. ఇప్పుడు మాత్రం ఆ కంపెనీకి పనులు ఇస్తున్నాడు. మూసీని కూడా టెండర్లు కాకముందే మేఘాకు ఇవ్వాలని అన్ని ఏర్పాట్లు చేసేశారని కేటీఆర్ తెలిపారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంట్లో జరిగిన ఈడీ సోదాలపై ఇప్పటి వరకు ఎందుకు బీజేపీ మాట్లాడటం లేదు. అదానీతో మీ సంబంధాలు ఏ విధంగా బలపడుతున్నాయో మాకు తెలుసు. మీ కుంభకోణాలను బయటపెడుతున్నందుకు మమ్మల్ని ఇబ్బంది పెట్టే పని చేస్తారు. అయిన సరే ప్రజల కోసం పోరాటం చేస్తూనే ఉంటాం. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంట్లో ఈడీ దాడులపై ఇప్పటి వరకు స్పందించకపోవటం అంటే బీజేపీ, కాంగ్రెస్ మిలాఖత్ అయ్యిందన్నది స్పష్టంగా తెలిసిపోతుంది. ఎవ్వరు, ఎప్పుడు అరెస్ట్ అవుతారో మంత్రి చెబుతాడా..? వీళ్లు ప్రభుత్వం నడుపుతున్నారా%ా%సర్కస్ నడుపుతున్నారా..? అని కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ మండిపడ్డారు.